బీజేపీ విజయం చరిత్రాత్మకం: మోదీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: ఢిల్లీలో బీజేపీ విజయం చరిత్రాత్మకమని, ఆప్-దా(విపత్తు) నుంచి స్వేచ్ఛ లభించినందుకు ఢిల్లీ ప్రజలు ఉత్సాహం, సంతృప్తితో ఉన్నారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. బీజేపీ విజయోత్సవ సభలో మోదీ పాల్గొన్నారు. ''మోదీ కీ గ్యారెంటీ'పై విశ్వాసాన్ని ఉంచిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. అభివృద్ధి, సుపరిపాలన గెలిచింది. ఢిల్లీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం' అని ఆయన పేర్కొన్నారు.

ప్రజా తీర్పును అంగీకరిస్తాం: కేజ్రీవాల్

ప్రజాతీర్పును వినయంగా అంగీకరిస్తామని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పేర్కొన్నారు. 'విజయం సాధించిన బీజేపీకి శుభాకాంక్షలు. రానున్న ఐదేండ్లు నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటాం' అని కేజ్రీవాల్ ఒక వీడియో సందేశాన్ని ఇచ్చారు.

'వెల్‌డన్ రాహుల్'

- బీజేపీని గెలిపించిన రాహుల్‌కు శుభాకాంక్షలు
- ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం 'ఎక్స్' వేదికగా సెటైర్లు వేశారు. 'మరోసారి ఎన్నికల్లో బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు. వెల్‌డన్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ ట్వీట్‌కు గతంలో తాను మాట్లాడిన వీడియోను కేటీఆర్ జత చేశారు.

1.99% ఓట్ల తేడాతో ఆప్ ఓటమి..

ఢిల్లీలో బీజేపీదే గెలుపు

- 27 ఏండ్ల తర్వాత దేశ రాజధానిలో అధికారం
- 70 స్థానాలకు గానూ 48 సీట్లు కమలం కైవసం
- ఆమ్ ఆద్మీకి 22 సీట్లు, కాంగ్రెస్‌కు హ్యాట్రిక్ '0'
- న్యూఢిల్లీలో ఓటమి పాలైన అరవింద్ కేజ్రీవాల్
- సిసోడియా, సత్యేంద్రకూ తప్పని పరాజయం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: దేశ రాజధాని ఢిల్లీ భారతీయ జనతా పార్టీ వశమైంది. 27 ఏండ్ల తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ విజయం సాధించింది. పదేండ్ల ఆప్ పాలనకు బ్రేకులు వేస్తూ అధికారాన్ని కైవసం చేసుకుంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ 70 స్థానాలకు గానూ 48 స్థానాలను దక్కించుకొని ఘన విజయాన్ని అందుకుంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని సాధించిన అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి 22 స్థానాలకే పరిమితమైంది. 2013లో ఢిల్లీలో ప్రస్థానాన్ని ప్రారంభించి జాతీయ పార్టీగా ఎదిగిన ఆప్ ఇప్పుడు కంచుకోటలోనే చతికిలపడింది. ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సహా ముఖ్య నేతలు సైతం ఓటమి చవిచూశారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఈసారి కూడా ఢిల్లీ అసెంబ్లీలో ఒక్క స్థానాన్నీ దక్కించుకోలేకపోయింది. అయితే, హస్తం పార్టీ సాధించిన ఆరు శాతం ఓట్లు ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి పరోక్షంగా కారణమయ్యాయి. మిగతా పార్టీలేవీ ప్రభావం చూపలేకపోయాయి.

బీజేపీకి 48.. ఆమ్ ఆద్మీకి 22

ఢిల్లీ అసెంబ్లీ ఓట్ల లెక్కింపు శనివారం జరిగింది. ఫలితాల లెక్కింపు మొదటి రౌండ్ నుంచి ఆమ్ ఆద్మీ పార్టీపైన బీజేపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అధికారం సాధించేందుకు 36 స్థానాలు కావాల్సి ఉండగా 48 స్థానాలను దక్కించుకుంది. 2015 ఎన్నికల్లో 3 స్థానాలకు, 2020 ఎన్నికల్లో 8 స్థానాలకు పరిమితమైన బీజేపీ ఈ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకున్నది. మరోవైపు 2015లో 67 స్థానాలు, 2020లో 62 స్థానాలతో సత్తా చాటిన ఆమ్ ఆద్మీ పార్టీ ఈసారి 22 స్థానాలకే పరిమితమైంది. గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో సున్నా స్థానాలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ ఈసారి కూడా ఒక్క సీటునూ గెలవలేకపోయింది.

ఢిల్లీలోని తమ పార్టీ కార్యాలయం వద్ద సంబరాలు చేసుకుంటున్న బీజేపీ శ్రేణులు

కేజ్రీవాల్ సహా ఆప్ కీలక నేతల ఓటమి

ఆమ్ ఆద్మీ పార్టీకి కంచుకోట లాంటి ఢిల్లీలో అధికారం కోల్పోవడం ఒక ఎదురుదెబ్బ కాగా, ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా ఓటమి చవిచూడటం మరో చేదు అనుభవం. మూడుసార్లు న్యూఢిల్లీ నుంచి భారీ విజయాలను అందుకున్న కేజ్రీవాల్ ఈసారి ఓడిపోయారు. కేజ్రీవాల్‌పై బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ 4,089 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఢిల్లీ మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు మాత్రమే వచ్చాయి. జంగ్‌పురాలో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ కీలక నేత మనీశ్ సిసోడియా 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి తర్విందర్ సింగ్ మార్వా ఇక్కడ విజయం సాధించారు. ఆప్ కీలక నేతలు సత్యేంద్ర జైన్ షాకూర్ బస్తీ నుంచి, సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాశ్ నుంచి, మాల్వియా నగర్ నుంచి సోమ్‌నాథ్ భారతి ఓటమి చవిచూశారు.

బీజేపీకి 1.99 శాతం ఓట్ల ఆధిక్యం

సీట్ల సంఖ్యను చూస్తే ఆప్‌పై బీజేపీ భారీ ఆధిక్యంలో ఉన్నప్పటికీ ఓట్లపరంగా మాత్రం స్వల్ప ఆధిక్యాన్నే సాధించగలిగింది. కమలం పార్టీకి 45.56 శాతం ఓట్లు రాగా, ఆమ్ ఆద్మీకి 43.57 శాతం ఓట్లు వచ్చాయి. ఆమ్ ఆద్మీ పార్టీ కంటే బీజేపీకి కేవలం 1.99 శాతం ఓట్లు అధికంగా వచ్చాయి. ఓట్ల సంఖ్యలోనూ రెండు పార్టీల మధ్య తేడా స్వల్పంగానే ఉంది. బీజేపీకి 43.23 లక్షల ఓట్లు రాగా, ఆమ్ ఆద్మీకి 41.33 లక్షల ఓట్లు వచ్చాయి.

ఆప్ ఓటమికి అనేక కారణాలు

ఆప్ ఓటమికి ప్రభుత్వ వ్యతిరేక ఓటు బలంగా పని చేసింది. ఆప్‌పై బీజేపీ పెద్ద ఎత్తున చేసిన అవినీతి ఆరోపణలు, నేతల అరెస్టులు, ప్రజల సొమ్ముతో విలాసవంతమైన భవనాన్ని కట్టుకున్నారని కేజ్రీవాల్‌పై చేసిన ఆరోపణలు సైతం ఆప్‌కి నష్టం చేశాయి. నగరంలో పాడైన రోడ్లు, తీవ్ర కాలుష్యం, పారిశుద్ధ్య నిర్వహణలోపం, యమునా నది కాలుష్యం వంటి సమస్యలు కూడా ఆమ్ ఆద్మీ ఓటమికి చాలావరకు కారణమయ్యాయి.

కాంగ్రెస్ హ్యాట్రిక్ 'సున్నా'

హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ ఓటమి తర్వాత ఇప్పుడు ఢిల్లీలోనూ కాంగ్రెస్ పరాభవాన్ని ఎదుర్కొన్నది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈసారి కూడా ఒక్క స్థానమూ దక్కలేదు. 2015, 2020 ఎన్నికల్లో సున్నా సీట్లకే పరిమితమైన ఆ పార్టీ ఈ ఎన్నికల్లోనూ సున్నాతో హ్యాట్రిక్ నమోదు చేసింది. 70 స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయగా 67 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయారు. 69 నియోజకవర్గాల్లో మూడో స్థానానికే కాంగ్రెస్ అభ్యర్థులు పరిమితమయ్యారు. ఢిల్లీ పీసీసీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబా, మాజీ సీఎం షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ వంటి కాంగ్రెస్ ప్రముఖ నేతలంతా దారుణంగా ఓడిపోయారు.

బీజేపీ విజయానికి దోహదపడ్డ కాంగ్రెస్

ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ ఇండియా కూటమిలో భాగస్వాములే అయినప్పటికీ ఢిల్లీ ఎన్నికల్లో వేర్వేరుగా పోటీ చేయడం బీజేపీకి కలిసొచ్చింది. రెండు పార్టీల మధ్య ఓట్ల చీలికతో బీజేపీ విజయం సులువైంది. కాంగ్రెస్‌కు 6.34 శాతం, దాదాపు 6 లక్షల ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల్లో 4.26 శాతం ఓట్లు సాధించిన కాంగ్రెస్ ఈసారి దాదాపు 2 శాతానికి పైగా ఓట్లను అధికంగా పొందింది. ఆప్‌పై బీజేపీ సాధించిన ఆధిక్యం కంటే కాంగ్రెస్ పొందిన ఓట్లు చాలా ఎక్కువ. తద్వారా ఢిల్లీలో బీజేపీ విజయానికి, ఆప్ ఓటమికి కాంగ్రెస్ పరోక్షంగా దోహదపడినట్టు కనిపిస్తున్నది. ఓటమి పాలైన ఆప్ కీలక నేతల స్థానాల్లోనూ బీజేపీ అభ్యర్థులు సాధించిన మెజారిటీల కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి.

ఢిల్లీ కొత్త సీఎం ఎవరు?

రేసులో పర్వేశ్ వర్మ ముందంజ!

ఢిల్లీ, ఫిబ్రవరి 8: 27 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ అత్యధిక సీట్లు గెలిచి అధికారాన్ని కైవసం చేసుకున్నది. దీంతో తదుపరి సీఎం ఎవరనే దానిపై ఇప్పుడు చర్చ జోరందుకున్నది. కమలం పార్టీ అధికారికంగా సీఎం పేరు ప్రకటించనప్పటికీ, ఈ రేసులో ముందంజలో ఉన్న పలువురి పేర్లు ఇప్పటికే రాజకీయ వర్గాల్లో చక్కర్లు కొడుతున్నాయి.

పర్వేశ్ వర్మ: ఈయన ఢిల్లీ మాజీ సీఎం సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో మాజీ సీఎం, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌పై వర్మ గెలుపొందడం విశేషం. ఇది ఆయనకు కలిసొచ్చే అంశం.

రమేశ్ బిధూరి: ఈయన మాజీ ఎంపీ. గుజ్జర్ సామాజికవర్గానికి చెందిన ముఖ్య నాయకుడు. ఢిల్లీ సీఎం ఆతిశీపై పోటీ చేశారు.

రమేశ్ ఢిల్లీ బీజేపీలో కీలక నాయకుడిగా కొనసాగుతున్నారు.

బన్సూరి స్వరాజ్: విదేశీ వ్యవహారాల మాజీ మంత్రి, దివంగత సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్. న్యూఢిల్లీ నుంచి మొదటిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. అతి తక్కువ కాలంలోనే ఢిల్లీ బీజేపీలో గుర్తింపు పొందారు.

స్మృతి ఇరానీ: ఒకప్పటి బీజేపీ ముఖ్య లీడర్లలో స్మృతి ఇరానీ ఒకరు. కానీ, గత లోక్‌సభ ఎన్నికల్లో ఓడిన తర్వాత ఆమె తెరమరుగయ్యారు. ఇప్పుడు సీఎం రేసులో ఆమె కూడా ఉన్నట్టు సమాచారం.

10 వేల కోట్ల విరాళం ప్రకటించిన అదానీ

నిరాడంబరంగా కుమారుడు జీత్ అదానీ వివాహం

అహ్మదాబాద్: దేశంలోని అపర కుబేరుల్లో ఒకరైన గౌతమ్ అదానీ కుమారుడు జీత్ అదానీ వివాహం దివాషాతో నిరాడంబరంగా జరిగింది. శుక్రవారం అహ్మదాబాద్‌లోని అదానీ శాంతిగ్రామ్‌లో కుటుంబసభ్యులు, సన్నిహితుల నడుమ ఈ వేడుక జరిగింది. కాగా, కుమారుడి వివాహం సందర్భంగా గౌతమ్ అదానీ భారీ విరాళాన్ని ప్రకటించారు. విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాల కోసం రూ.10 వేల కోట్లను విరాళంగా ఇవ్వనున్నట్టు ఒక ప్రకటనలో గౌతమ్ అదానీ తెలిపారు. ఈ రంగాల్లో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఈ నిధులను ఖర్చు చేయనున్నట్టు చెప్పారు.

10 నిమిషాల్లో కెరీర్ గైడెన్స్!

స్టార్టప్ వినూత్న ఆలోచన

న్యూఢిల్లీ: మానవ నైపుణ్యాన్ని ఒకే వేదిక మీదకు తీసుకువచ్చే ఒక వినూత్న యత్నానికి ఓ స్టార్టప్ అంకురార్పణ చేసింది. రియల్ టైమ్‌లో పారిశ్రామిక రంగానికి చెందిన నిపుణులను యాజర్లకు అనుసంధానం చేసే టాప్‌మేట్.ఏఐ ప్లాట్‌ఫామ్ ఇప్పుడు కెరీర్ గైడెన్స్, సందేహాలకు సమాధానాలు, తమ లక్ష్యాలను సాధించాలనుకునే వ్యక్తులకు సాయం అందచేయగల నిపుణులను నేరుగా 10 నిమిషాల్లో సంప్రదించే అవకాశాన్ని కల్పిస్తున్నది. ఆయా రంగాలలో నిష్ణాతులైన నిపుణులు తక్షణమే అందుబాటులో ఉంటారని ఆ కంపెనీ తెలిపింది. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్ లింక్‌ను షేర్ చేసింది.

బెంగళూరు మెట్రో చార్జీల మోత

- ఏకంగా 50 శాతం పెంపు.. నేటి నుంచే అమల్లోకి
- కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో మరో ధరల పిడుగు
- ఇప్పటికే ఆర్టీసీ చార్జీలు 15% పెంచిన సర్కారు
- త్వరలో నీటి చార్జీలనూ పెంచనున్న ప్రభుత్వం

బెంగళూరు, ఫిబ్రవరి 8: కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో రోజుకో ధరల పిడుగుతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన హస్తం పార్టీ.. వాటిని అమలు చేయలేక చేటులెత్తేస్తున్నది. ప్రజలపై ఎడాపెడా చార్జీల మోత మోగిస్తున్నది. ఇప్పటికే ఆర్టీసీ చార్జీలు 15 శాతం పెంచగా.. తాజాగా బెంగళూరు మెట్రో రైలు చార్జీలను ఏకంగా 50 శాతం పెంచారు. అంతేకాకుండా ఓలా, ఉబర్ తరహాలో పీక్, నాన్ పీక్ అవర్స్‌లో వేర్వేరు చార్జీలు విధిస్తున్నట్టు బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బీఎంఆర్‌సీఎల్) శనివారం ప్రకటించింది. పెంచిన చార్జీలు ఆదివారం నుంచి అమలులోకి వస్తాయని తెలిపింది. గరిష్ఠ చార్జీ 60 నుంచి 90 రూపాయలకు, మినిమమ్ బ్యాలన్స్‌ను 50 నుంచి 90 రూపాయలకు పెంచింది. పెంచిన చార్జీల ప్రకారం 0-2 కిలోమీటర్లకు రూ.10, 2-4కు రూ.20, 4-6కు రూ.30, 6-8కు రూ.40, 8-10కు రూ.50, 10-12కు రూ.60, 15-20కు రూ.70, 20-25 కు రూ.80, 25-30 కిలోమీటర్లు, ఆపై దూరానికి రూ.90 వసూలు చేస్తారు. చార్జీల నిర్ణయ కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు వీటిని పెంచినట్టు బీఎంఆర్‌సీఎల్ తెలిపింది.

త్వరలోనే నీటి చార్జీల పెంపు..

తాగునీటి చార్జీలను కూడా త్వరలోనే పెంచుతామని ఇటీవల పేర్కొన్న డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అన్నీ ఉచితంగా ఇవ్వాలంటే ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. అయితే ఈ సందర్భంగా ప్రజలు ఆయన తీరును తీవ్రంగా దుయ్యబడుతున్నారు. అధికారంలోకి రావడానికి పలు పథకాలను మీరే ఉచితంగా ఇస్తామని ప్రకటించారని, ప్రజలెవ్వరూ ఉచిత బస్ లాంటి పథకాలు కావాలని కోరలేదని వారు అంటున్నారు. అలాగే ఉచిత విద్యుత్‌ను తాము అడగలేదని, మీ అధికార దాహం కోసం వాటిని ప్రకటించి, ఇప్పుడు ప్రజలపై నెపం వేయడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నిస్తున్నారు.

సిద్ధరామయ్య సర్కారు చార్జీల బాదుడు ఇలా

అన్ని రకాల మద్యం బ్రాండ్లపై	20%
బీర్లపై	10%
రిజిస్ట్రేషన్ ఫీజు	23-30%
ఆర్టీసీ బస్ చార్జీలు	15%
కేఎస్ ఆర్టీసీ వస్తు రవాణా చార్జీలు	15%
నందిని పాలు (లీటరు)	రూ.2
దవాఖానల్లో వైద్య సేవలు	15-100%
పెట్రోల్‌పై సేల్స్ ట్యాక్స్	రూ.3.00
డీజిల్‌పై సేల్స్ ట్యాక్స్	రూ.3.50
టూవీలర్స్ రిజిస్ట్రేషన్‌పై లెవీ సెస్	రూ.500
ఫోర్ వీలర్స్	రూ.1000
బర్త్, డెత్ సర్టిఫికెట్ల చార్జీలు	200-500 %
మెట్రో రైలు చార్జీలు	50%

సివిల్స్ ప్రిలిమ్స్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ఫిబ్రవరి 18 వరకు స్వీకరణ

న్యూఢిల్లీ: సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 కోసం దరఖాస్తుల స్వీకరణ గడువు తేదీని ఫిబ్రవరి 18 వరకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) పొడిగించింది. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం దరఖాస్తుల రిజిస్ట్రేషన్‌కు గడువు ఫిబ్రవరి 11.

సిబిల్ స్కోర్ తక్కువుందని పెండ్లి రద్దు!

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: సిబిల్ స్కోర్ విషయంలో పెండ్లి కాని యువకులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఈ ఘటన చూస్తే తెలుస్తుంది. సిబిల్ స్కోర్ కారణంగా ఒక యువకుడికి కొద్ది రోజుల్లో జరగాల్సిన పెండ్లి ఆగిపోయిన ఘటన మహారాష్ట్రలో చోటుచేసుకుంది. ముర్తిజాపూర్‌కు చెందిన యువతితో ఒక యువకుడికి పెండ్లి నిశ్చయించారు. అయితే ముహూర్తానికి కొద్ది రోజుల ముందు వధువు మేనమామ ఆ యువకుడి సిబిల్ స్కోర్ పరిశీలించగా, అతని సిబిల్ స్కోర్ తక్కువగా ఉన్నట్టు గుర్తించాడు. అప్పటికే వరుడు రుణ భారం, ఆర్థిక ఇబ్బందులతో ఉన్నాడని, అలాంటి వ్యక్తికి తమ బిడ్డనిచ్చి పెండ్లి చేస్తే ఆమె భవిష్యత్తు అభద్రతలో పడుతుందని భావించి పెండ్లిని రద్దు చేశారు. దీంతో వరుడి కుటుంబం షాక్‌కు గురైంది.

అంతుచిక్కని అలస్కా ట్రయాంగిల్

- ఇప్పటికి 20 వేల మంది గల్లంతు
- ఏటా 2 వేల మందికి పైగా మిస్సింగ్
- ప్రతికూల వాతావరణమే కారణమా?
- తాజా ప్రమాదంలో 10 మంది మృతి

న్యూయార్క్, ఫిబ్రవరి 8: అమెరికాలోని అలస్కా ట్రయాంగిల్ ఒక అంతుచిక్కని ప్రదేశం. అక్కడ పర్యటించే వేలాది మంది జాడ కూడా దొరకదు. ఈ ప్రాంతంపై నుంచి ప్రయాణించే విమానాలు గల్లంతవుతున్నాయి. తాజాగా 10 మందితో ప్రయాణిస్తున్న విమానం గల్లంతవడంతో అలస్కా ట్రయాంగిల్ మరోసారి వార్తల్లోకెక్కింది. అమెరికాలోని అలస్కా రాష్ట్రంలో యాంకరేజ్, జునేయు, ఉట్కియాగ్వి మధ్య త్రికోణాకారంలో విస్తరించి ఉన్న ప్రాంతాన్ని అలస్కా ట్రయాంగిల్ అంటారు. ఎత్తయిన మంచుకొండలతో ఉన్న ఈ ప్రాంతంలో 1972 నుంచి పలు విమానాలు జాడ కోల్పోయాయి. ఈ ప్రాంతంలో పర్యటించే వేలాది మంది పర్యాటకులు ప్రతియేటా గల్లంతవుతున్నారు. రోజుల తరబడి సాగే సెర్చ్ ఆపరేషన్లు విఫలమవుతున్నాయి. ఎంత వెతికినా గల్లంతైన వారి ఆచూకీ దొరకడం లేదు. 1972 నుంచి ఇప్పటివరకు అలస్కా ట్రయాంగిల్‌లో దాదాపు 20 వేల మంది ఆచూకీ లభించలేదు. ప్రతియేటా సగటున 2,250 మంది ఇక్కడ గల్లంతవుతున్నారని ప్రభుత్వ లెక్కలు చెప్తున్నాయి. ప్రతికూల వాతావరణమో, భౌగోళిక పరిస్థితుల ప్రభావమో కానీ అలస్కా ట్రయాంగిల్ అంటేనే అమెరికన్లలో ఒక ఆందోళన కలుగుతుంది. దీనిపైన టీవీ షోలు, డాక్యుమెంటరీలు సైతం తెరకెక్కాయి.

పన్నుల ప్రకారం నిధులు అడగడం అల్పమైన ఆలోచన

- తెలంగాణ వంటి రాష్ట్రాలు ఇలా అడుగుతున్నాయి
- ఇంతకంటే దురదృష్టకరం మరొకటి ఉండదు
- కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్ వ్యాఖ్యలు

ముంబై, ఫిబ్రవరి 8: పన్నులు చెల్లించిన దామాషా ప్రకారం కేంద్ర నిధులు కావాలని కొన్ని రాష్ట్రాలు, కొందరు నేతలు డిమాండ్ చేయడం అల్పమైన ఆలోచన అని, దురదృష్టకరమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ పేర్కొన్నారు. గురువారం ముంబైలో ఏబీపీ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం వృద్ధి చెందాలంటే ఈశాన్య రాష్ట్రాలతో పాటు బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్ కూడా కచ్చితంగా అభివృద్ధి చెందాలనేది ప్రధాని మోదీ ఆలోచన అని చెప్పారు. 'తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలతో పాటు మహారాష్ట్రలో గతంలో అధికారంలో ఉన్న వారు కేంద్రానికి చెల్లించిన పన్నుల సొమ్ము మొత్తం కేంద్ర నిధుల కింద తిరిగి రాష్ట్రాలకు రావాలని అడుగుతుంటారు. ఇంతకంటే అల్పమైన ఆలోచన మరొకటి ఉండదు. ఇంతకంటే దురదృష్టకరం ఇంకోటి ఉండదు' అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రేమికుల రోజు శుభాకాంక్షలతో...
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

SVC CINEMA శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
వెంకటరమణ పద్మావతి 70 ఎ/సి - కాచిగూడ
ఏషియన్ లక్ష్మీకళ సినీప్లెడ్ ఎ/సి - మూసాపేట్
అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్
మెగా 70 ఎంఎం ఎ/సి - బిల్‌సుఖ్‌నగర్
తాళ్ళూరి కాంప్లెక్స్ ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్
మహాలక్ష్మి కాంప్లెక్స్ 70 ఎ/సి - కొత్తపేట్
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల
జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
శ్రీరమణ కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - అంబర్‌పేట్
సుష్మ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - లంగర్‌హౌస్
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ
BR హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

PRASAD'S ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ - శాలిబండ
Cinépolis టిఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
INOX సత్వవెస్టిస్ మాల్ - కవాడిగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
MIRAJ మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్
MIRAJ మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
MIRAJ మీరజ్ సినిమాస్ - చందానగర్
MIRAJ రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
MIRAJ లక్ష్మీనరసింహ - మియాపూర్
AMR PLANET ఎఎంఆర్ - మౌలాలి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN పిసి స్క్వేర్ - ఉప్పల్
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
ASIAN సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్
TIVOLI టివోలి - సికింద్రాబాద్
ASIAN శివగంగ - బిల్‌సుఖ్‌నగర్
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
MOVIETIME సైబ్రమాల్ - సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
cine mart సినీమార్ట్ - ఆర్.సి.పురం
JP జెపి ఎ/సి - చందానగర్

వరంగల్ జిల్లా
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
పివిఆర్ ఎ/సి - వరంగల్
అమృత ఎ/సి - హన్మకొండ
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్య కమ. - మహబూబాబాద్
భవాని ఎ/సి - కాజీపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
ఖమ్మం జిల్లా
సాయిరామ్ - ఖమ్మం
సాయిబాలాజీ - సత్తుపల్లి
సత్యభాస్కర్ - మణుగూర్
కళాంజలి ఎ/సి - ఇల్లందు
కరీంనగర్ జిల్లా
సాయికృష్ణ ఎ/సి - కరీంనగర్
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తశ్రీనివాస - కరీంనగర్
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
దుర్గకళామందిర్ - జగిత్యాల
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
య